నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023

MEDAK

పేజీలు : 12
PAGES



మెదక్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి

## మెదక్‌లో గులాబీజెండా ఎగరాలి

మధ్య పేజీల్లో..

- ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది కేసీఆరే
- బీఆర్ఎస్‌తోనే మెదక్ అభివృద్ధి
- కేసీఆర్ ప్రతి ఎకరాకూ రూ.16వేలు ఇస్తానన్నారు..
- ఎన్ని ఎకరాలున్నా కాంగ్రెసోళ్లు రూ.15 వేలు ఇస్తారట
- రైతు బీమా మాదిరిగా అందరికీ రూ.5 లక్షల బీమా
- అసైన్డ్ ల్యాండ్స్‌కు పూర్తి హక్కులు కల్పిస్తాం
- బీఆర్ఎస్ గెలిచాక ఆసరా పింఛన్లు పెంపు
- మెదక్ జిల్లాలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

**విష ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టి** మెదక్‌లో మరోమారు గులాబీజెండాను ఎగురవేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం, మెదక్ పట్టణం, రూరల్, చిన్నశంకరంపేటలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పదేండ్ల కిందట మెదక్ జిల్లా ఎట్లుండేది, ఇప్పుడు ఎట్లున్నది అనేది ఆలోచించి ఓటేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. కేసీఆర్ పాలనలో కరువు లేదు.. కర్ఫ్యూ లేదన్నారు. కేసీఆర్ రైతులకు రైతుబంధుతో పెట్టుబడి సాయం కోసం అందిస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెసోళ్ల కల్లబొల్లి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మెదక్ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఎవరెన్ని ట్రిక్కులు చేసినా కేసీఆర్ మరోమారు సీఎంగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయం, ఎమ్మెల్యే కూడా మన పార్టీ వాళ్లే ఉంటే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు.

- మెదక్ రూరల్ / పాపన్నపేట/ చిన్నశంకరంపేట, నవంబర్ 1

# దశమార్చిన దళితబంధు

- దళితుల కుటుంబాల్లో వెలుగులు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో విజయవంతంగా పథకం అమలు
- సక్సెస్‌ఫుల్‌గా యూనిట్లు రన్ చేస్తున్న లబ్ధిదారులు
- ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న దళిత కుటుంబాలు
- తాము ఉపాధి పొందుతూ.. మరో పది మందికి ఉపాధి కల్పన
- నాటి దళిత చైతన్యజ్యోతి.. నేటి దళితబంధు
- మారుతున్న దళితుల తలరాతలు

**పేదరికంలో మగ్గిన దళితుల జీవన విధానాన్ని దళితబంధు** పథకం మార్చేస్తున్నది. అరిగోస పడినచోటే ఆత్మగౌరవంతో జీవించేలా తోడ్పాటును అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి అందిస్తున్న రూ.పది లక్షలతో యూనిట్లు ఏర్పాటు చేసుకుని జీవితానికి బాటలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులు తమ కాళ్ల మీద తాము నిలబడి..మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మరోవైపు లబ్ధిదారుల నుంచి రూ. 10 వేలు సేకరించి, మరో రూ 10 వేలు ప్రభుత్వం జమచేసి దళిత రక్షణనిధిని ఏర్పాటు చేసి ఆ కుటుంబాలకు భీమాను కల్పిస్తున్నది. తొలి విడతలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 1194 కుటుంబాలకు రూ.115.40 కోట్లు అందించింది.వారంతా ఇష్టమైన యూనిట్లు ఎంచుకుని విజయవంతంగా నడుపుకొంటున్నారు. నిన్నమొన్నటి వరకు కూలీలుగా ఉన్న దళితులు ఓనర్లుగా మారి మెరుగైన జీవితం గడుపుతున్నారు. మూడు పూటలా తిండికి కష్టమైన తమ జీవితాలు సరికొత్త ఆదాయ మార్గాలతో మలుపు తిరిగాయని దళిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. -సిద్దిపేట, నవంబర్ 1

(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో..






సిద్దిపేటలోని 15వవార్డులో సెంట్రింగ్ దుకాణం వద్ద సుందు స్వామి

# కేసీఆర్ బీమాతో ఇంటింటికీ ధీమా

## ఆలోచించి ఓటేస్తే అభివృద్ధి బాటలో మెదక్

- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు
- బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

8

తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ సీఎం కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని 1, 2 వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో పద్మారెడ్డికి ప్రజలు డప్పుచప్పుళ్లు, మంగళ హారతులు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో వస్తే కరెంట్ కష్టాలు మొదలవుతాయని, రైతులు ఆలోచించి ఓటేయాలని కోరారు. సీఎం కేసీఆర్ మెదక్ వచ్చినప్పుడు అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేశారన్నారు. ఎక్కడి నుంచో వచ్చి గొడవలు పెడతాం, కొట్లాటలు పెడతాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. -మెదక్ అర్బన్, నవంబర్ 1

# బీఆర్ఎస్ గెలుపు ఏకపక్షమే



ప్రజలకు అభివాదం చేస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

- మెజార్టీ తేలాల్సి ఉంది
- కేసీఆర్ విడిచిన బాణం సునీతాలక్ష్మారెడ్డి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించండి
- అన్న మదన్‌రెడ్డి సహకారంతో.. నర్సాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా
- ఓటర్లతో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

8

**బీఆర్ఎస్ గెలుపు ఏకపక్షమేనని,** మెజార్టీ ఎంత అనేది చూడాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ నియోజకవర్గంలోని శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి, కొంతాన్‌పల్లి, గుండ్లపల్లి, మల్లుపల్లి, దొంతి, మగ్దుంపూర్, శభాష్‌పల్లి, పోతారం, పాకులపల్లి, గౌతజిగూడ గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. -శివ్వంపేట, నవంబర్ 1



అవుసులపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

# పేదల సంక్షేమమే ధ్యేయం

- *ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించిన ఘనత కేసీఆర్‌ది*
- మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా గౌడ్ ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డితో కలిస ప్రచారం

3

**మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**